ఇటువంటి ఆత్మిక నషా సదా ఉంటుందా? ఆత్మీయతలో అభిమానం ఉండదు, స్వమానం ఉంటుంది. స్వమానం అంటే స్వ అంటే ఆత్మ యొక్క గౌరవం. స్వమానం మరియు అభిమానంలో తేడా ఉంది. సదా స్వమానం యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండండి.అభిమానం యొక్క సీట్‌ని వదిలేయండి. అభిమానం యొక్క సీట్ పై పైకి చాలా అలంకరించి కనపడుతుంది. చూడడానికి విశ్రాంతినిచ్చేదిగా, మనస్సుకి ఇష్టమైనదిగా ఉంటుంది కానీ లోపల ముళ్ళు యొక్క సీట్‌గా ఉంటుంది. ఈ అభిమానం యొక్క సీట్ ఎలాంటిదంటే ఒకరినొకరు చూసి మాకు కూడా కావాలి అని అనుకుంటారు. ఫలానా ఫలానా వారు అనుభవం చేసుకున్నారు మేమెందుకు చేసుకోకూడదు అనుకుంటారు. వదలలేరు, కూర్చున్నప్పుడు మాత్రం ముళ్ళులాగానే అనిపిస్తుంది. కనుక ఇలా పైకి కనిపించే, మోసం చేసే అభిమానం యొక్క సీట్‌పై కూర్చోవడానికి ఎప్పుడు ప్రయత్నం చేయకండి. స్వమానం యొక్క సీట్‌పై సదా సుఖీగా, సదా శ్రేష్టంగా, సదా సర్వప్రాప్తి స్వరూపంగా అనుభవం చేసుకోండి. బాబాని తెలుసుకున్నారు, కలుసుకుంటున్నారు మీ యొక్క ఈ విశేషతను స్మృతిలో ఉంచుకుని సదా సంతోషంలో ఉండండి. చంద్రుడు సితారలను చూసి సంతోషిస్తున్నారు అని చెప్పాను కదా! అదేవిధంగా మీరు బాబాని అనుసరించండి.

ఈవిధంగా స్వమానం యొక్క సీట్‌పై స్థితులై ఉండేవారికి, సదా తమని తాము విశేషాత్మగా భావించి విశేషత ద్వారా ఇతరులను కూడా విశేషాత్మగా చేసేవారికి, చంద్రుడు మరియు సూర్యుడిని సదా అనుసరించేవారికి, నమ్మకధారి, ఆజ్ఞాకారి, సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సత్యమైన ప్రేయసి యొక్క గుర్తులు ..... 24-10-81

ఆత్మిక ప్రియుడైన శివబాబా తన యొక్క సత్యమైన ఆత్మిక ప్రేయసిలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాబా ఎక్కడికి వచ్చారు మరియు ఎవరిని కలుసుకునేటందుకు వచ్చారు? తెలుసా? విశేషంగా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారు? బాబా యొక్క రూపం ఎలాంటిదో పిల్లల యొక్క రూపం కూడా అలాంటిదే. ఈరోజు బాబా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారో తెలుసా? పరమాత్మకి అనేక రూపాలు ఉంటాయి అని పొరపాటుగా చెప్పారు, ఇది సత్యమా లేక అసత్యమా? ఈ సమయంలో బాబా అనేక సంబంధాలతో, అనేక రూపాలతో కలుసుకుంటున్నారు. ఒకరికే అనేక రూపాలు ఉన్నాయి. సంబంధం ఆధారంగా లేదా కర్తవ్యం ఆధారంగా ప్రత్యక్షంలోకి వస్తున్నారు కదా! అంటే భక్తులు కూడా నిజమే చెప్పారు కదా! ఈ రోజు బాబా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారు మరియు ఎక్కడ కలుసుకుంటున్నారు? ఈరోజు మురళీలో ఉదయం ఏ సంబంధం గురించి విన్నారు. బాబా ఎవరు మరియు మీరు ఎవరు. ఈ రోజు ఆత్మిక ప్రియుడు ఆత్మిక ప్రేయసిలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎక్కడ కలుసుకోవడానికి వచ్చారు? కలుసుకోవడానికి అన్నింటికంటే ప్రియమైన స్థానం ఏమిటి? ఆత్మిక ప్రియుడు ఆత్మిక ప్రేయసీలైన మిమ్మల్ని ఆది సమయంలో ఎక్కడికి తీసుకువెళ్ళేవారు స్మృతి ఉందా? (సాగరానికి తీసుకువెళ్ళేవారు) కనుక ఈరోజు కూడా సర్వఖనాలతో మరియు గుణాలతో సంపన్నం అయిన సాగరుని ఒడ్డున మరియు ఉన్నతస్థితి అనే పర్వతం పై, శీతలత యొక్క వెన్నెలలో ఆత్మిక ప్రియుడు, ఆత్మిక ప్రేయసిలను కలుసుకుంటున్నారు. సాగరం అంటే సంపన్నత యొక్క సాగరం మరియు పర్వతం


Created by Universal Document Converter

అంటే ఉన్నతస్థితి. సదా శీతలస్వరూపం అంటే వెన్నెల. ఈ మూడు కలయికలు వెనువెంటే జరుగుతున్నాయి. ఈరోజు ఆత్మిక ప్రేయసిలను చూసి ఆత్మిక ప్రియుడు చాలా సంతోషిస్తున్నారు మరియు ఏ పాట పాడుతున్నారు? ప్రతి ఒక్కరు తమ – తమ పాటలను వినిపిస్తున్నారు మామూలుగా అయితే ఒకే పాట వినగలరు కానీ బాబా అందరి పాటలను వింటున్నారు. ప్రేయసిలు తమ పాట పాడుతున్నారు మరియు ప్రియుడు పాటకి జవాబు ఇస్తున్నారు. ఏ పాట పాడినా అన్నీ మంచివే. ప్రతి ఒక్కరి స్నేహం యొక్క మాటలను, బాబా కూడా స్నేహంతోనే వింటున్నారు. ప్రేయసిలకు ప్రియుడుని జ్ఞాపకం చేయడం సహజమే కదా? ఆత్మిక ప్రేయసి ప్రియులకు సహజ మరియు నిరంతర స్మృతి యొక్క సంబంధం లేదా స్మృతి స్వరూపం ఉంటుంది. స్మృతి చేయవలసి ఉండదు, మర్చిపోయేలా చేసినా మర్చిపోలేరు.

ఈరోజు ప్రతి ఒక ప్రేయసి యొక్క స్నేహంలో ఏమి చూసారు? ప్రేయసిలు చాలామంది కానీ ప్రియుడు ఒక్కరే. కానీ చాలామంది ఇదే అనుభవం చెప్తారు – నా ప్రియుడు అని. ఎందుకంటే ఆత్మిక ప్రియుడు స్నేహ సాగరుడు. సాగరం అంటే బేహద్ కనుక ఎంతమంది, ఎంతగా స్నేహం తీసుకున్నా సాగరం వద్ద లెక్కలేనంత ఉంటుంది మరియు సంపన్నంగా ఉంటుంది. అందువలన నాకు తక్కువగా ఇచ్చారు, మీకు ఎక్కువగా ఇచ్చారు అనే విషయం లేదు. తీసుకునే వారు ఎంత తీసుకున్నా పర్వాలేదు. ఇచ్చేవారు అందరికీ నెంబర్‌వన్‌గా ఇస్తున్నారు కానీ తీసుకునేవారు తీసుకోవటంలో నెంబర్‌వారీ అవుతున్నారు. ప్రేమించడం అందరికీ వస్తుంది కానీ త్రెంచుకుని నిలుపుకోవటంలో నెంబర్‌వారీ అవుతున్నారు.నా ప్రియుడు అని అందరు అంటున్నారు అంటూ కూడా ఏమి చేస్తున్నారు? ఏమి చేస్తున్నారో తెలుసా? చెప్పండి ఏమి చేస్తున్నారు? అన్ని చోట్ల తిరిగి తిరిగి అలసిపోయిన తర్వాత నా ప్రియుడు అంటున్నారు మరియు కొంతమంది ప్రేయసిలు చాలా ఒయ్యారము కూడా చూపిస్తున్నారు. ఏమి ఒయ్యారము చూపిస్తున్నారు? (దాదీ, దీదీని అడుగుతున్నారు) సాకారంలో మీ ఎదురుగా చాలా ఒయ్యారము చూపిస్తారు కదా! మేము ఇలాగే చేస్తాము, మేము ఇలాగే నడుస్తాము .... మమ్మల్ని మార్చడం మీ పని ఇలా ఒయ్యారము చూపిస్తారు. మేము ఇలాగే ఉంటాము అంటారు. బాబా మాటలు బాబాకే వినిపించడంలోనే ఒయ్యారము చూపిస్తారు. నేను ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా కానీ నీవారమే ఈ ఒక్కమాటను చాలా మంచిగా స్మృతి చేస్తారు. ప్రియుడు కూడా మీరు నావారే అంటున్నారు కానీ జోడి బావుండాలి కదా! ఒకవేళ సమాన జోడి లేకపోతే చూసేవారు ఏమంటారు? ప్రియుడు మంచిగా అలంకరించుకుని, ప్రేయసి అలంకరణ లేకుండా ఉంటే శోభిస్తుందా? కనుక మీకు మీరే ఆలోచించుకోండి – ప్రియుడు మెరిసే డ్రెస్ వేసుకుని, ప్రేయసి మురికి డ్రెస్ లేదా మరకలున్న డ్రెస్ వేసుకుంటే బావుంటుందా? ఏమంటారు? వేసుకోవటమే కాకుండా ఇంకా ఏమంటున్నారు? మరకలను తొలగించడం అయితే నీ పని అంటున్నారు. కానీ ప్రియుడు అసలు మన దుస్తులే మార్చేస్తుంటే అవి ఎందుకు వేసుకోవటంలేదు? మరకలు తొలగించుకోటడంలో సమయం ఎందుకు పోగొట్టాలి? ప్రియుడికి ప్రేయసిగా అవ్వటం అంటే అన్నీ పరివర్తన అవ్వాలి. అయితే నల్లని పాత, అనేక మరకలు ఉన్న దుస్తులను ఎందుకు స్మృతిలోకి తెచ్చుకుంటున్నారు అంటే మాటిమాటికి ఎందుకు ధారణ చేస్తున్నారు? మెరిసే డ్రెస్ వేసుకుని అలంకారిగా అయ్యి ప్రియునితో పాటు మెరిసే ప్రపంచంలో ఎందుకు ఉండలేకపోతున్నారు! అక్కడైతే ఏ మచ్చ పడనే పడదు.


Created by Universal Document Converter

కనుక ఓ ప్రేయసీలూ ! సదా ప్రియుని సమానంగా, సంపన్నంగా మరియు సదా మెరిసే స్వరూపంలో అంటే సంపూర్ణ స్వరూపంలో స్థితులవ్వండి. ప్రియుడికి ఒక విషయంలో చాలా శ్రమ చేయవలసి వస్తుంది. ఏవిషయంలో శ్రమ చేయవలసి వస్తుందో తెలుసా? అది రమణీయకమైన విషయం. ప్రియుడు ప్రేయసీలను వెంట తీసుకువెళ్తాను అని ప్రతిజ్ఞ చేసారు కదా! అయితే ఏమి చేస్తున్నారు? ప్రియుడు చాలా తేలికగా ఉన్నారు కానీ ప్రేయసిలు ఎంత బరువుగా అవుతున్నారు అంటే మిమ్మల్ని తీసుకువెళ్ళడానికి ప్రియుడు శ్రమ చేయవలసి వస్తుంది. జోడి ఇలా ఉంటే బావుంటుందా? తేలికగా అవ్వడానికి ఏదైతే వ్యాయామం ఉందో అది చేయటంలేదు. తేలికగా ఎలా అవుతారు? ఆత్మిక వ్యాయామం తెలుసు కదా! ఇప్పుడిప్పుడే నిరికారిగా, ఇప్పుడిప్పుడే అవ్యక్త ఫరిస్తాగా, ఇప్పుడిప్పుడే సాకారి కర్మయోగిగా అవ్వాలి. ఇప్పుడిప్పుడే విశ్వసేవాధారిగా అవ్వాలి. సెకనులో స్వరూపంగా అవ్వడమే ఆత్మిక వ్యాయామం. ఏ బరువు మీపై పెట్టుకుంటున్నారు? వ్యర్ధం అనే బరువు చాలా ఉంది అందువలనే తేలికగా ఉండలేకపోతున్నారు. కొందరు సమయాన్ని వ్యర్ధం చేసే బరువుతో, కొందరు సంకల్పాలను, కొందరు శక్తులను వ్యర్ధం చేస్తున్నారు. కొందరు వ్యర్ధ సంబంధ, సంప్రదింపుల్లో ఉంటున్నారు. ఇలా రకరకాలైన బరువు పెరిగిపోయిన కారణంగా ప్రియుని సమానంగా డబల్‌లైట్‌గా అవ్వలేకపోతున్నారు. సత్యమైన ప్రేయసికి గుర్తు - ప్రియుని సమానంగా అంటే ఏవిధంగా ఉన్నారో ఆవిధంగా అవ్వాలి. అయితే మీరందరు ఎవరు? ప్రేయసిలే కానీ ప్రియుని సమానమైన ప్రేయసిలేనా? సమానతయే సమీపతను తీసుకువస్తుంది. సమానత లేకపోతే సమీపంగా కూడా కాలేరు. పదహారువేల పట్టపురాణిలు అని మహిమ కూడా ఉంది కదా! పదహారువేలలో కూడా నెంబర్ ఉంటుంది కదా! ఒక ప్రియునికి ఇంతమంది ప్రేయసిలను చూపించారు కానీ అర్ధం తెలియదు. ఆత్మీయతను మర్చిపోయారు. కనుక ఈరోజు ఆత్మిక ప్రియుడు ప్రేయసిలకు చెప్తున్నారు-సమానంగా అవ్వండి అంటే సమీపంగా అవ్వండి అని. వెన్నెలలో కూర్చున్నారు కదా? శీతల స్వరూపంలో ఉండటమే - వెన్నెలలో కూర్చోవటం. సదా వెన్నెల రాత్రిలో ఉండండి. వెన్నెల రాత్రిలో స్వతహాగానే డ్రెస్ మెరుస్తూ ఉంటుంది. ఎక్కడ చూసినా అక్కడ మెరుస్తూ కనిపిస్తుంది. మరియు సదా సాగరుని ఒడ్డున ఉండండి అంటే - సదా సాగరుని సమానంగా సంపన్న స్థితిలో ఉండండి. ఎక్కడ ఉంటారు అర్ధమైందా? ప్రియునికి ఈ ఒడ్డే ఇష్టమైనది.

సదా ప్రియుని సమానంగా, తోడు తోడుగా, చేతిలో చేయి అంటే స్నేహి మరియు సహయోగిగా, తోడు అంటే స్నేహం, చేయి అంటే సహయోగం, ఇలా నాకు ఒక ప్రియుడు తప్ప మరెవ్వరు లేరు అనే స్థితిలో సదా సహజంగా ఉండేవారికి, ఇటువంటి సత్యమైన ప్రేయసిలకు ఆత్మిక ప్రియుని యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter